సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

- జిల్లా కేంద్రంలో సర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్, బల్దియా కమిషనర్
- పలు డివిజన్లలో క్షేత్రస్థాయిలో పరిశీలన


మోపాల్‌లో సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

నిజామాబాద్ సిటీ/ మోపాల్/ నిజామాబాద్ రూరల్/ సిరికొండ/ డిచ్‌పల్లి: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియ జిల్లా కేంద్రంలో ప్రారంభమైంది. బుధవారం ఉదయం 9.30 గంటల నుంచే జిల్లా కేంద్రంలోని 60 డివిజన్లలో ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సర్వేలో ఇవ్వాల్సిన సమాచారం గురించి వివరించారు. ఆధార్‌కార్డుతో పాటు ఇతర వివరాలు పూర్తిగా తీసుకుని తమవద్ద సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు పూర్తి వివరాలు అందించాలన్నారు. నగరంలోని 8వ డివిజన్ పరిధిలోని సీతారాంనగర్, మారుతినగర్‌లో జరుగుతున్న సర్వేను మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, అడిషనల్ కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. కుటుంబ సభ్యులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం తర్వాత ప్రభుత్వ ఉపాధ్యాయులు సర్వే ప్రక్రియను కొనసాగించారు. ఈసర్వే ఈనెల 16 వరకు జరగనుందని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు. మోపాల్ మండలంలోని మోపాల్, తాడెం, వడ్డెరకాలనీ, నర్సింగ్‌పల్లి గ్రామాల్లో ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వేను మండల ప్రత్యేకాధికారి గోవింద్‌రావు పరిశీలించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని రూరల్ తహసీల్దార్ అనురుద్ సిబ్బందికి సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి స్టిక్కర్లను అతికించారు. సిరికొండ మండలంలో సమగ్ర ఇంటింటి సర్వే ప్రారంభమైంది. ఇంటింటికి కుటుంబాలను గుర్తించడానికి నంబరింగ్ వేస్తున్నారు. సర్వేలో కుటుంబాల వివరాలను సేకరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంపీడీవో కేఆర్ మనోహర్‌రెడ్డి సర్వేను పరిశీలించారు. డిచ్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి స్టిక్కర్లను అతికించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి యోహాన్, ఎంపీడీవో ఆకుల రవీందర్ సిబ్బందికి సూచించారు.


సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్


సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్


వర్గన్ తండాలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో


రాంపూర్‌లో స్టిక్కర్ అంటిస్తున్న అధికారులు


గుండారంలో సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్

క్లుప్తంగా

డీఈవోకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: డీఈవో బాధ్యతలు చేపట్టిన అశోక్‌ను ఎస్‌జీఎఫ్ ప్రధాన కార్యదర్శి నాగమణి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు గోపిరెడ్డి, స్వామి కుమార్, మధుకర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



సిరికొండ: గుండెపోటుతో మృతి చెందిన తోటి ఉద్యోగికి ఆయన బ్యాచ్ మిత్రులు ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన కమల్‌శెట్టి శ్రీరామ్ ఏర్గట్ల సెక్షన్ బట్టాపూర్‌లో అసిస్టెంట్ లైన్‌మన్‌గా విధులు నిర్వహిస్తుండగా వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. విద్యుత్ శాఖలో 2007లో ఆయనతో అపాయింట్‌మెంట్ అయిన తోటి ఉద్యోగులు రూ. 35 వేలను బాధిత కుటుంబానికి సిరికొండలో అందజేశారు.

సైబర్ నేరాలపై అవగాహన



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిజిటల్ అరెస్టులు, లోన్ యాప్స్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ మొదలైన సైబర్ నేరాలపై ఏఎస్సై సునీల్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ వసంత, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి



నిజామాబాద్‌నాగారం: భారతదేశ విప్లవ ఉద్యమ నాయకుడు చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభను ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు బోనుగుల లలిత ఆధ్వర్యంలో మంగళవారం నిర్వ హించారు. కార్యక్రమానికి తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర కన్వీనర్ మధునూరి దళిత్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన



నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కేశాపూర్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సివిల్‌సప్లయ్ అధికారి అంబదాస్‌రాజేశ్వర్ బుధవారం పరిశీలించారు. కొనుగోలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఈవో వంశీకృష్ణ, సహకార సిబ్బంది, రైతులు ఉన్నారు.

నిధులు మంజూరు

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఎంపీ ధర్మపురి అర్వింద్ రూ. 4లక్షల90వేల నిధులను కేటాయించారు. ఈ మేరకు బీజేపీ మండల నాయకులు కన్నెపల్లి ప్రసాద్, కార్తీక్, యోగేష్, వినయ్‌గౌడ్, శ్రీకాంత్, సంతోష్ హెచ్‌ఎం లింగయ్యను కలిసి ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. నిధులు మంజూరు చేయడంపై ఎంపీకి బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన ప్రజాస్వామిక విప్లవానికి పోరాడుదాం

డిచ్‌పల్లి: అమరుల త్యాగాల స్ఫూర్తిగా నూతన ప్రజాస్వామ్య విప్లవానికి పోరాడుదామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్(ప్రజా పంథా) జిల్లా కార్యవర్గ సభ్యుడు సాయాగౌడ్ పిలుపునిచ్చారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో మాట్లాడారు. కార్యక్రమంలో మురళి, కిషన్, వాసరి మోహన్, రాజేందర్, రాందాస్, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నిజామాబాద్‌సిటీ: జీపీ కార్మికులకు ప్రభుత్వం పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో జీపీ కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. వీరికి నూర్జహాన్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. జంగం గంగాధర్, రమేశ్‌బాబు, శంకర్ గౌడ్, రాజేశ్, సాగర్, పద్మ, రేఖ, పోశెట్టి, ఫసియొద్దీన్, లాలు, గంగారాం, సాయిలు, లక్ష్మి, భూమయ్య, అనిత, సాయమ్మ, పద్మారావు, రాములు పాల్గొన్నారు.

‘ఓపెన్’ విద్యకు ఆదరణ పెరుగుతోంది


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి

నిజామాబాద్‌అర్బన్: అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యకు ప్రతి ఏడాది మంచి ఆదరణ పెరుగుతోందని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతేడాది నిజామాబాద్ రీజినల్ కోఆర్డినేటర్ పరిధిలో డిగ్రీలో 536, పీజీలో 1,100, డిప్లమా కోర్సుల్లో 20 మంది, సుమారు 1,700 మంది అడ్మిషన్లు పొందారని, ఈ ఏడాది దీని సంఖ్య పెరిగిందన్నారు. ఈ ఏడాది డిగ్రీ, పీజీ ప్రవేశాలకు ఈ నెల 15 వరకు గడువు పొడగించినట్లు పేర్కొన్నారు. ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశం పొందడానికి టీజీఐసెట్ ఉత్తీర్ణులై ఉండాలని లేదా అంబేడ్కర్ యూనివర్సిటీ నిర్వహించే అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఈ అర్హత పరీక్ష కోసం ఈనెల 8వ తేదీలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, 9న పరీక్ష ఉంటుందన్నారు. ఈనెల 15లోపు డిగ్రీ రెండో, మూడో సంవత్సరం, పీజీ రెండో సంవత్సరం, ట్యూషన్ ఫీజు చెల్లించడానికి గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో రీజినల్ కో-ఆర్డినేటర్ రంజిత, కామర్స్ విభాగ అధిపతి వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరించిన డీఈవో



నిజామాబాద్ అర్బన్: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్లను డీఈవో అశోక్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కేశాపురం రమేశ్ మాట్లాడుతూ.. డిసెంబర్1, 2వ తేదీల్లో నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఈవోను సన్మానించారు. కార్యక్రమంలో మల్లికార్జున్, గంగయ్య, లింగన్న, కవిత, సీతయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అఖిల్, శ్రావ్య

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ విద్యార్థులు రాష్ట్ర స్థాయి గేమ్స్ అండర్-19 సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల ఆర్మూర్, సుద్దపల్లిలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్‌లో ఎంపిక పోటీల్లో పత్రి అఖిల్, జక్కం శ్రావ్య పాల్గొని ప్రతిభ కనబర్చారు. దీంతో రాష్ట్ర స్థాయి పోటీలకు అఖిల్, శ్రావ్య ఎంపికయ్యారు. వీరు ఈ నెల 8 నుంచి 10 వరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను ఎంఈవో శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, నరసింహారావు, సునీత, కృష్ణ, మాలతి, పీడీ గంగామోహన్ అభినందించారు.

వేం నరేందర్‌రెడ్డిని కలిసిన గడుగు



నిజామాబాద్ సిటీ : పీసీసీ ప్రధాన కార్యదర్శి, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తనను రైతు కమిషన్ సభ్యుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గడుగు వెంట రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఉన్నారు.

తొర్లికొండలో ఆర్మూర్ జోన్ జట్టు ఎంపిక


ఎంపికైన ఆర్మూర్ జోన్ బాలుర జట్టు


ఎంపికైన ఆర్మూర్ జోన్ బాలికల జట్టు

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ గేమ్స్ అండర్-14 ఆర్మూర్ జోన్ జట్టు బాల, బాలికల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 8న జిల్లా స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని ఇన్‌చార్జి హెచ్‌ఎం సాయిలు తెలిపారు. కార్యక్రమంలో పీడీలు గంగామోహన్, శ్రీనివాస్, యాదగిరి, మధు, మురళి, భూపతి, సీనియర్ క్రీడాకారులు వినోద్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

8న ట్రస్మా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని వంశీ ఇంటర్నేషనల్ హోటల్‌లో ఈనెల 8న ట్రస్మా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలు ముందుగా చర్చించి నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లాలోని అన్ని పాఠశాల యజమానులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో సత్యనారాయణరెడ్డి, రాఘవేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ బీబీసీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం


మాట్లాడుతున్న కమిషనర్ దిలీప్‌కుమార్

నిజామాబాద్ సిటీ: బల్దియా కార్యాలయంలో కమిషనర్ ఎస్ దిలీప్‌కుమార్ రాజకీయ పార్టీ నాయకులతో ఎలక్షన్ రివ్యూ నిర్వహించారు. బుధవారం సమావేశపు హాల్‌లో నిర్వహించిన రివ్యూలో మున్సిపల్ అధికారులతో పాటు వివిధ పక్షాల రాజకీయ నాయకుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈనెల 9, 10తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్‌డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బూత్‌లెవెల్ అధికారులు పాల్గొని ఓటర్లకు అందుబాటులో ఉండాలన్నారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, తప్పుల సవరణ వంటివాటిని నమోద చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

రొమ్ముక్యాన్సర్‌పై అవగాహన


విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రవితేజ

నిజామాబాద్ అర్బన్: సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు నిష్కల్ న్యూరో ఆస్పత్రి వైద్యుడు చతురనిష్కల్, జిల్లా మానసిక వైద్యనిపుణుడు రవితేజ రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో ఉండే భయాందోళనలు తొలగించి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో సూర్య ఆరోగ్య సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రాజేంద్రకుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ గంధం బుద్ధి రాజు, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో హెల్త్ క్యాంప్



ఖలీల్‌వాడి: ఆరోగ్య సంరక్షణపై పోలీసులు అవగాహన కలిగి ఉండాలని, సిబ్బందితోపాటు వారి కుటుంబ సభ్యులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ(అడ్మిన్) కోటేశ్వరరావు అన్నారు. ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ ఆదేశాల జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉచిత మెడికల్ క్యాంప్‌ను మెడికవర్ హాస్పిటల్ సహకారంతో బుధవారం నిర్వహించారు. అడ్మిన్, లా అండ్ ఆర్డర్, ఏఆర్ డీసీపీలు కోటేశ్వరరావు, బస్వారెడ్డి, శంకర్‌నాయక్ హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించగా, వైద్యులు పోలీసు సిబ్బందితోపాటు వారి కుటుంబ సభ్యులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. నిజామాబాద్, బోధన్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు రాజావెంకట్ రెడ్డి, పి శ్రీనివాసులు, ఎస్ శ్రీనివాస్‌రావు, రిజర్వ్ సీఐ తిరుపతి, శ్రీనివాస్, డాక్టర్ సరళ, దేవాగౌడ్, డాక్టర్లు సందీప్ రావ్, ప్రశాంత్, దత్తు రాజు, కౌశిక్, రామకోటేశ్వర రావు, సుష్మ నాగసూరి, అజయ్ కుమార్, సాంబశివరావు, వెంకట్, వెంకటేశ్, సిబ్బంది, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి


సాయి ప్రసన్నను అభినందిస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో సాయిప్రసన్న ఉత్తమ ప్రతిభ కనబర్చి తెలంగాణ, నిజామాబాద్‌కు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా ఆకాంక్షించారు. బుధవారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సాయి ప్రసన్నను ఆయన అభినందించారు. బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏడోతరగతి చదువుతున్న సాయి ప్రసన్న రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ తైక్వాండో అండర్-29 వెయిట్ కేటగిరి పోటీల్లో బంగారు పతకం సాధించడం గర్వకారణమన్నారు. ఈనెల 7 నుంచి 12వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లో నిర్వమించే జాతీయస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న కోచ్ మనోజ్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో క్రీడాకారిణి తండ్రి గంగాధర్ పాల్గొన్నారు.


పారడైజ్ హోటల్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పేరుకుపోయిన చెత్త

పేరుకుపోతున్న చెత్త



నిజామాబాద్ సిటీ: నగరంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త నిల్వలు పేరుకుపోతున్నాయి. పారిశుధ్య కార్మికులు చెత్తను తీసివేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. నగరంలోని పలు ట్రాన్స్‌ఫారాల వద్ద చెత్త గుట్టలు గుట్టలుగా పేరుకుపోతోంది. దీంతో పరిసరాలు మురికితో కంపుకొడుతున్నాయి. చెత్తలోని పేపర్లు గాలికి రోడ్డుమీదకు కొట్టుకు వస్తుండడంతో ఆ ప్రాంతమంతా చెత్తాచెదారంగా తయారవుతోంది. ఆ రోడ్ల గుండా నడుచుకుంటూ వెళ్లేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి


ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నిజామాబాద్ సిటీ : ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాలను సీపీఐఎంఎల్ నాయకులు అన్నారు. భూమి, కార్మిక వర్గ హక్కుల కోసం , సామ్యవాద స్థాపన లక్ష్యంతో పోరాడి అసువులు బాసిన అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం సీపీఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజా పంథా) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కులో అమరవీరులకు వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా కార్మికులతో భారీ ర్యాలీ చేపట్టి అమరవీరులకు నివాళులర్పించారు. ప్రజాపంథా కోసం రాయల సుభాష్ చంద్రబోస్, డీవీకృష్ణ, రామనరసయ్య, నీలం రామచంద్రయ్య, రాయల చంద్రశేఖర్, జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, వేములపల్లి కిరణ్ తమ ప్రాణాలను తాగ్యం చేశారన్నారు. వారి త్యాగాలను స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ముష్క సుధాకర్, రాజేశ్వర్, కిరణ్, గంగాధర్, లక్ష్మి, శివకుమార్, నాగరాజు, శంకరయ్య, నవీన్, సుశీల, గోవర్ధన్, ఆనంద్, ప్రవీణ్, ప్రశాంత్, శారద పాల్గొన్నారు.

విరిగిపడిన విద్యుత్ స్తంభం



సిరికొండ: మండల సమీపంలో కామారెడ్డి వైపు వెళ్లే మార్గంలో లారీ ఢీ కొనడంతో విద్యుత్ స్తంభం విరిగిపోయింది. విద్యుత్ స్తంభం పూర్తిగా ధ్వంసమై రోడ్డుపై పడింది. విద్యుత్ ప్రసారం నిలిచిపోవడంతో ప్రమాదం తప్పింది.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,300	వెండి(కిలో)	99,000
22 క్యారెట్స్	75,017		- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	30	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నీసుకాయ	90	120	గోబిగడ్డ	30	60
కరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	100	150	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లక్కీ భాస్కర్ (తెలుగు)-10.40, 1.35, 4.35, 7.30, 10.30
స్క్రీన్-2	సింగం అగైన్(హిందీ)-10.35,7.30 క - (తెలుగు) - 01.40 అమరన్ - (తెలుగు) - 4.30 భూల్ భూలయ్య-3(హిందీ)-10.50
స్క్రీన్-3	అమరన్ - (తెలుగు) - 10.10, 1.20, 10.30 భూల్ భూలయ్య-3(హిందీ)-4.40 క - (తెలుగు) - 7.30 అమరన్(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	భూల్ భూలయ్య (హిందీ)-9.35 4.10 సింగం అగైన్(హిందీ)-1.00, 7.35,10.45
స్క్రీన్-2	లక్కీ భాస్కర్(తెలుగు)-9.45,1.00, 4.15,7.30,10.45
స్క్రీన్-3	సింగం అగైన్ (హిందీ)-9.25 క(తెలుగు)-12.35 7.15 శ్రీ మురళి బఘీర(తెలుగు)-3.50 భూల్ భులయ్యా (హిందీ)-10.30
స్క్రీన్ -4	అమరన్(తెలుగు)-9.50 1.20 7.25 10.55 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్(ఇంగ్లీష్)-4.50
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)